

బీఆర్ఎస్‌లో చేరిన వారితో రైతుబంధు సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ

## సంక్షేమ పథకాల ఫలితమే బీఆర్ఎస్‌లో చేరికలు

- రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 7 : రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల ఫలితమే బీఆర్ఎస్‌లో చేరికలని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ అన్నారు. మండలంలోని చిల్లాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్, సీపీఎం నాయకులు, కార్యకర్తలు 100 మంది బొడ్డు సుధాకర్, మోదాల వెంకన్న, మల్లికంటి భిక్షం ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులతోపాటు అన్ని వర్గాల ప్రజలకు బీఆర్ఎస్ ఎన్నో సంక్షేమ పథకాలు అందించిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర సుభిక్షంగా ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి మరోసారి కారు గుర్తుకు ఓటేసి నల్లమోతు భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చేరిన వారిలో మోదాల చినమల్లయ్య, అనుముల చినసైదులు, మోదాల వెంకన్న, కొల్లి రమేశ్, దోరెపల్లి కాశయ్య, మచ్చ రామచంద్రు, మచ్చ వెంకులు, గంధం గోపి, మాలోతు దాస్య, కట్టెబోయిన అంజమ్మ, అనుముల విజయ, చీమల వెంకమ్మ, మచ్చ సుగుణమ్మ, చాముండేశ్వరి తదితరులు ఉన్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ గడగోజు ఏడుకొండల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సైదులు, ప్రధాన కార్యదర్శి పిర్కె ప్రసాద్, సీనియర్ నాయకుడు జొన్నలగడ్డ రంగారెడ్డి, ఎంపీటీసీ ధనావత్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



కాన్వకేషన్ వేదిక ఏర్పాట్లను పరిశీలిస్తున్న వీసీ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి తదితరులు

## తృతీయ కాన్వకేషన్‌కు ఎంజీయూ సిద్ధం

- ఛాన్సలర్ హోదాలో హాజరుకానున్న గవర్నర్ తమిళిసై
- వివిధ విభాగాల్లో 40 మందికి బంగారు పతకాలు
- 17 మందికి పీహెచ్‌డీ పట్టాల పంపిణీ..
- ఏర్పాట్లను పరిశీలించిన వీసీ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి

రామగిరి, నవంబర్ 7 : నేడు జరుగనున్న తృతీయ కాన్వకేషన్‌కు నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ సిద్ధమైంది. యూనివర్సిటీ ప్రారంభం తర్వాత జరిగే మూడో వేడుకకు వర్సిటీ క్రీడామైదానం సమీపంలో వేదికను ఏర్పాటు చేశారు. ప్రత్యేక ఆహ్వానితులు, విశిష్ట అతిథులు, పాలక మండలి సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కూర్చునేందుకు వేర్వేరుగా గ్యాలరీలు ఏర్పాటు చేశారు. మంగళవారం సాయంత్రం యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ చొల్లేటి గోపాల్‌రెడ్డి ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. కాగా, 2018–19 నుంచి 2020–21 వరకు వివిధ కోర్సుల్లో టాపర్స్‌గా నిలిచిన 40 మందికి బంగారు పతకాలు, అక్టోబర్ 2023 వరకు పీహెచ్‌డీ పూర్తి చేసిన వారికి పీహెచ్‌డీ పట్టాలను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ముఖ్య వక్తగా ఓయూ మాజీ వీసీ ప్రొఫెసర్ రామచంద్రం హాజరై అందజేయనున్నారు. కార్యక్రమంలో ఓఎస్‌డీ ప్రొ.అల్వాల రవి, పాలకమండలి సభ్యులు డాక్టర్ ఆకుల రవి, సీఓఈ డాక్టర్ మిర్యాల రమేశ్, అసిస్టెంట్ సీఓఈ హరీశ్‌కుమార్, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### గవర్నర్ షెడ్యూల్ ఇలా ..

ఉదయం 10గంటలకు గవర్నర్ తమిళిసై యూనివర్సిటీకి చేరుకుంటారు. తొలుత పాలక మండలి సమావేశం నిర్వహిస్తారు. 11గంటలకు వందనం స్వీకరిస్తారు. తర్వాత కాన్వకేషన్‌లో పాల్గొని 12:50 గంటలకు తిరిగి హైదరాబాద్ బయల్దేరుతారు. గవర్నర్ రాక సందర్భంగా ఎంజీయూలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

### ఎంజీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా అల్వాల రవి

ఎంజీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ అల్వాల రవిని నియమిస్తూ వీసీ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, ఇప్పటికే అల్వాల రవి ఎంజీయూ వీసీ టూ ఓఎస్‌డీగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటి వరకు రిజిస్ట్రార్‌గా పని చేసిన కృష్ణారావు గత నెలలో ఉద్యోగ విరమణ పొందారు.

## లక్ష్మీనరసింహులకు నిత్యార్చనలు

యాదగిరిగుట్ట, నవంబర్ 7 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రంలో స్వామి, అమ్మవార్లకు నిత్యార్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. సుప్రభాతం నుంచి పవళింపు సేవ వరకు స్వామి, అమ్మవార్ల నిత్యకైంకర్యాలు పాంచరాత్రాగమశాస్త్రం ప్రకారం జరిపారు. మంగళవారం తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. తిరువారాధన నిర్వహించి ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వామివారికి నిజాభిషేకం, తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టారు. సుదర్శన నారసింహ హోమం పాంచరాత్రాగమ శాస్త్రరీతిలో జరిగింది. ఉదయం ఆలయ వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ సుదర్శన నారసింహ హవనం జరిపారు. వెలుపలి ప్రాకార మండపంలో స్వామి, అమ్మవార్లను దివ్యమనోహరంగా అలంకరించి గజవాహన సేవ చేపట్టారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు నిత్య తిరుకల్యాణోత్సవం అత్యంత వైభవంగా సాగింది. భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. ఆలయ ముఖ మండపంలో సువర్ణమూర్తులకు పలు దఫాలుగా సువర్ణ పుష్పార్చన కార్యక్రమాలు నిర్వహించారు. క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామిని ఆరాధిస్తూ ఆకుపూజ చేపట్టారు. హనుమంతుడిని సింధూరంతో అలంకరించి అభిషేకించారు. వేదమంత్రాల నడుమ జరిగిన పూజల్లో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేద్యంగా సమర్పించారు.

భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం స్వామి, అమ్మవార్ల తిరువీధి, దర్బార్ సేవల్లో భక్తులు పాల్గొని తరించారు. పాతగుట్ట ఆలయంలో ఆర్జిత పూజలు నిర్వహించారు. స్వామివారిని సుమారు 8 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలు కలిపి ఆలయ ఖజానాకు రూ. 16,09,228 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ గీత, ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి తెలిపారు.

**సంగం మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్**
సంగం డెయిరి, వడ్లమూడి, గుంటూరు (జిల్లా),
ఆంధ్ర ప్రదేశ్ - 522 213
Since 1977

**పత్రికా ప్రకటన**

తేది: 07-11-2023

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా, 1977లో వడ్లమూడి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లో స్థాపించబడి దశాబ్దాల తరబడి పాడి రైతులకు సరసమైన ధరలతో పాటు, అనేక సంక్షేమ పథకాలనందిస్తూ, వినియోగదారుల అభిరుచులకు అనుగుణముగా అంతర్జాతీయ ప్రమాణాలతో, ఆహారభద్రతా నియమాలను పాటిస్తూ నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులను అందించుచున్న "సంగం మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్" (సంగం డెయిరి). **తెలంగాణ రాష్ట్రములో కూడా పాడి రైతులకు తోడ్పాటునందించుట మరియు తెలంగాణ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశ్యముతో ఒక ప్లాంటు నెలకొల్పి, పాల సేకరణ మరియు మార్కెటింగ్ కార్యకలాపములు ప్రారంభించుటకు సంకల్పించినది.**

శ్రీనివాసనగర్, తుంగపహాడ్ గ్రామపంచాయితి, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా పరిధిలో డి.నెం. 6-298 లోగల వి.టి. డెయిరీ ప్రై. లిమిటెడ్ మరియు ఇతరుల పేరునగల 8 ఆస్తులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ది. 05-09-2023న ఆన్‌లైన్ ద్వారా వేలము వేయగా "సంగం డెయిరి" సదరు వేలములో (1 & 2) ఆస్తులను మాత్రమే కొనుగోలు చేసి నిబంధనల ప్రకారము పూర్తి బిడ్ మొత్తము చెల్లించిన పిదప, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి గారు ది. 16-09-2023న సేల్ సర్టిఫికెట్ మరియు ఆస్తులను సంగం డెయిరికి స్వాధీనపరిచియున్నారు. ఆ తదుపరి ది. 13-10-2023న మిర్యాలగూడ సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయములో డాక్యుమెంటు నెం. 7023/2023గా రిజిస్టరు కాబడినది.

కావున, యావన్మందికి తెలియచేయునది ఏమనగా వి.టి. డెయిరీ ప్రై. లిమిటెడ్ వారి పై తెల్పిన ఆస్తులను మాత్రమే 'సంగం డెయిరి' కొనుగోలు చేయటమైనదని మరియు వి.టి. డెయిరి వారి ఏ ఇతర ఆస్తులు / అప్పులకు సంగం డెయిరి వారికి ఎలాంటి సంబంధము లేదనియునూ మరియు వి.టి. డెయిరీ వారిపై ఏవైనా క్లైమ్స్ వున్న యెడల వి.టి. డెయిరీ వారితోనే క్లెయిముదారులు పరిష్కరించుకొనవలసి యున్నదనియూ తెలియచేయటమైనది.

1977-78లో రూ. 2 కోట్ల వార్షిక టర్నోవర్ గల సంగం డెయిరి, నేడు **1,600 కోట్ల రూపాయల టర్నోవర్**ను అధిగమించి తెలంగాణ రాష్ట్రములోని మిర్యాలగూడ మరియు ఇతర ప్రాంత పాడి రైతుల అభ్యున్నతికై 'సంగం డెయిరి' పాల సేకరణ మరియు **'సంగం'** బ్రాండుపై పాలు, పాల ఉత్పత్తుల మార్కెటింగ్ కార్యకలాపములు ప్రారంభించుటకు, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించుటకు మీ అందరి సహాయ సహకారములు అందించవలసినదిగా కోరుచున్నాము.

"సంగం డెయిరి" రైతుల భాగస్వామ్యముతో రైతుల కోసం, రైతులచే నడపబడుచున్న సంస్థ".

**ఇతర సమాచారము నిమిత్తము ఫోన్ నెం. 97011 88444 నందు సంప్రదించగలరు.**
**(ఉదయం 10.00 నుండి సాయంత్రం 5.00 గంటల మధ్య)**

ఇట్లు
**పి. గోపాలకృష్ణన్**, మేనేజింగ్ డైరెక్టర్ - సంగం డెయిరి.



www.sangamdairy.com